EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

శనివారం

07 డిసెంబర్ 2024


పేజీలు: 02





## ఢిల్లీ వ్యాపారవేత్తను కాల్చి చంపిన దుండగులు

దేశ రాజధాని ఢిల్లీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇద్దరు వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ఓ వ్యాపారవేత్త ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన షాహదారా జిల్లాలోని ఫార్ష్ బజార్ ప్రాంతంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సునీల్ జైన్ (52) అనే వ్యక్తి యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మార్నింగ్ వాక్‌కు వెళ్లాడు. వాకింగ్ పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా.. బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అతడిపై ఎనిమిది రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో సునీల్ జైన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు దేశ రాజధానిలోని కృష్ణా నగర్ వాసిగా గుర్తించారు. అతనికి పాత్రల వ్యాపారం ఉందని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.



## సిక్స్ ప్యాక్ లుక్ లో నాగ్ ఊహించని ట్రీట్

ప్రస్తుతం అక్కినేని కుటుంబంలో పెళ్లి వేడుకలతో ఒక హ్యాపీ వైబ్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అక్కినేని నాగ చైతన్య అలాగే నటి శోభిత ధూళిపాళ పెళ్లి జరిగిన సంగతి తెలిసిందే. మరి దీనికి సినీ ప్రముఖులు మన టాలీవుడ్ నుంచి అలాగే తమిళ్ సినిమా నుంచి కూడా హాజరై యువ జంటకి ఆశీస్సులు అందించారు. కానీ ఈ తర్వాత మాత్రం కింగ్ నాగ్ నుంచి ఒక క్రేజీ ట్రీట్ వచ్చింది. నాగార్జున ఈ ఏజ్ లో కూడా మంచి ఫిట్నెస్ అండ్ హ్యాండ్సమ్ లుక్ ని ఎలా కొనసాగిస్తున్నారో సంగతి తెలిసిందే. లేటెస్ట్ గా యువ జంటని తీసుకొని నాగార్జున ఓ ఆలయ సందర్శనకు ఆశీస్సులు కోసం వెళ్లగా అక్కడ నాగార్జున ఇంట్రెస్టింగ్ గా తన షర్ట్ లెస్ విజువల్స్ తో అక్కినేని ఫ్యాన్స్ ని వావ్ అనిపించేలా చేశారు. నాగార్జున అక్కడ సిక్స్ ప్యాక్ లుక్స్ లో కనిపించడం విశేషం. అప్పుడెప్పుడో ఢమరుకం సినిమా కోసం మన సీనియర్ హీరోస్ లో 6 ప్యాక్ లుక్ ప్రిపేర్ చేసి ఆశ్చర్యపరచడం ఒకెత్తు అయితే ఇపుడు ఈ ఏజ్ లో కూడా అదే లుక్స్ లో కనిపించడం ఇంకో ఎత్తు అని చెప్పాలి.





## విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.. సర్కార్ కీలక ఆదేశాలు

రాష్ట్రంలోని ప్రభుత్వ, మోడల్ స్కూళ్లు, గురుకులాలు, హాస్టళ్లు, KGBVల్లో ఆహార నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు జారీ చేసింది. బియ్యంలో పురుగులు, బూజు కనిపిస్తే వాడకూడదు. విద్యార్థులకు భోజనం వేడివేడిగా వడ్డించాలి. వండిన వెంటనే ప్రిన్సిపల్, మెస్ ఇన్‌ఛార్జి రుచి చూడాలి. మిగిలిన ఆహారాన్ని విద్యార్థులకు పెట్టకూడదు. రెండు పూటలకు పప్పు ఒకేసారి వండకూడదు. సిబ్బంది మాస్కు, టోపీ, ఆప్రాన్ ధరించాలి.



## తక్షణమే సిరియాను వీడండి: కేంద్రం

సిరియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారత పౌరులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని అడ్వైజరీ జారీ చేసింది. విమానాలు, ఇతర రవాణా మార్గాలను ఉపయోగించుకుని అక్కడి నుంచి బయటపడాలని పేర్కొంది. అత్యవసర సహాయం కోసం +963993385973 నంబరును సంప్రదించాలని సూచించింది. అలాగే భారత పౌరులెవరూ ఆ దేశానికి వెళ్లొద్దని హెచ్చరించింది. కాగా సిరియా అంతర్యుద్ధంతో మల్లగుల్లాలు పడుతున్న సంగతి తెలిసిందే.

# తెలంగాణ ప్రజలకు సర్కార్ గుడ్‌న్యూస్..

# రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్!

## రేపు ప్రారంభించనున్న సీఎం

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ తీపి కబురు చెప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి సర్కార్ సిద్ధమైంది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి రానుంది. టీ-ఫైబర్ ఆధ్వర్యంలో దశలవారీగా గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఈ సౌకర్యం కల్పించనున్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే టీ-ఫైబర్ టార్గెట్. టీ ఫైబర్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్(టీ-ఎన్‌వోసీ) నుంచి ఈ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాం. ఈ ప్రాజెక్టు తొలి దశలో తెలంగాణ వ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా ఇప్పటికే పనులు పూర్తయ్యాయి. 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు టీఫైబర్ సంస్థ వేణు ప్రసాద్ వెల్లడించారు. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌లో భాగంగా తొలిదశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని మద్దూరు, సంగుపేట్, అడవి శ్రీరామ్‌పూర్ గ్రామాల్లో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.ఇది వైఫై కనెక్షన్ మాదిరిగా పని చేస్తుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. పలు తెలుగు ఓటీటీలను సైతం ప్రజలు చూడటానికి వీలుపడుతుంది. తొలి దశలో నారాయణపేట, పెద్దపల్లి, సంగారెడ్డి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు. ఆ తర్వాత మిగిలిన గ్రామాల్లోనూ ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. భారత్ నెట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించగా.. ఈ పథకం కింద తెలంగాణలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటర్‌నెట్ కల్పించేందుకు ఫైబర్ నెట్ కనెక్షన్‌ను అందించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.





## కంటైనర్‌లో డ్రగ్స్ లేవన్న సీబీఐ.. నోరు మెదపని కూటమి నేతలు

విశాఖ పోర్టుకు బ్రెజిల్ నుంచి 25K టన్నుల డ్రగ్స్ వచ్చాయని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని కూటమి నేతలు ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఆ కేసు అప్పట్లో సంచలనమైంది. వైఎ జగన్ మరో పాబ్లో ఎస్కోబార్ అని సీబీన్ విమర్శించారు. విశాఖను డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారని పవన్, పురందీశ్వరి ఆరోపించారు. అయితే ఆ కంటైనర్‌లో డ్రగ్స్ లేవని CBI తాజాగా ప్రకటించింది. దీనిపై కూటమి నేతలెవరూ స్పందించలేదు.




## బుల్ జోష్‌లో స్టాక్ మార్కెట్లు

వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత స్టాక్ మార్కెట్ 2025లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తుందని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. తాజాగా అందించిన నివేదిక ప్రకారం, బీఎస్ఈ సెన్సెక్స్ 105,000 వరకు వెళ్లవచ్చని అమెరికన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ తెలిపింది. ఇందుకు బలమైన ఆదాయాలు, ఆర్థిక స్థిరత్వంతోపాటు దేశీయ పెట్టుబడి కారణంగా ఉంటుందని చెప్పుకొచ్చింది.మోర్గాన్ స్టాన్లీ ప్రకారం, సెన్సెక్స్ 105,000కి చేరుకునేందుకు 30 శాతం అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 93,000 వరకు వెళ్లవచ్చు అని ఉద్ఘాటించింది. ఇది ప్రస్తుత స్థాయి కంటే 14% ఎక్కువగా ఉంటుంది. మోర్గాన్ స్టాన్లీకి చెందిన రిధమ్ దేశాయ్ ప్రకారం, భారతదేశం ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్తే, ప్రైవేట్ పెట్టుబడులను పెంచి, వడ్డీ రేట్లు, వృద్ధి మధ్య సమతుల్యతను కొనసాగిస్తే, సెన్సెక్స్ 23x P/E నిష్పత్తిలో ట్రేడ్ అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఇది గత 25 సంవత్సరాల సగటు కంటే 20 రెట్లు ఎక్కువ ఉంది.

## అజిత్ పవార్‌కు బిగ్ రిలీఫ్

డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే అజిత్ పవార్‌కు భారీ ఊరట లభించింది. గతంలో సీజ్ చేసిన కోట్లు విలువైన బినామీ ఆస్తులను ఆదాయపన్ను శాఖ తాజాగా క్లియర్ చేసింది. అజిత్ పవార్, అతని కుటుంబ సభ్యులు బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను ఆదాయ పన్నుశాఖ (ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్)కు చెందిన బినామీ ఆస్తుల లావాదేవీల నిరోధక అప్పీలెట్ ట్రిబునల్ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఊరట కల్పించింది. కాగా, బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై 2021 అక్టోబర్ 7న అజిత్ పవార్‌కు చెందిన సుమారు 1000 కోట్ల ఆస్తులను ఆదాయపన్ను శాఖ సీజ్ చేసిన విషయం తెలిసిందే. ముంబైలోని



నారీమన్ పాయింట్ వద్ద ఉన్న నిర్మల్ టవర్‌తో పాటు మొత్తం ఐదు ప్రాపర్టీలను ఐటీ శాఖకు అటాచ్ చేసింది. వాటిలో నిర్మల్ టవర్‌తోపాటు సతారాలోని షుగర్ ఫ్యాక్టరీ, ఢిల్లీలోని ఫ్లాట్, గోవాలోని రిసార్ట్ సహా పలు ఆస్తులు ఉన్నాయి. బినామీ ప్రాపర్టీల లబ్ధిదారుల్లో అజిత్ పవార్, ఆయన కుటుంబం ఉన్నట్లు ఆదాయపన్ను శాఖ అధికారులు అప్పుడు ఓ ప్రకటనలో తెలిపారు. అజిత్ ఫ్యామిలీపై యాంటీ బినామీ చట్టం కింద కేసు బుక్ చేశారు. అజిత్ తన ఆస్తులను న్యాయమైన పద్ధతిలో ఆర్జించలేదని ఐటీశాఖ తెలిపింది. అయితే తనకు లింకు ఉన్న అన్ని సంస్థలు క్రమ పద్ధతిలో పన్నులు చెల్లించినట్లు అజిత్ పవార్ చెప్పారు. ప్రతి ఏడాది పన్నులు చెల్లిస్తామని, ఆర్థిక మంత్రి అయినప్పటి నుంచి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నానని, తనతో లింకున్న అన్ని కంపెనీలు పన్నులు చెల్లించినట్లు అజిత్ వెల్లడించారు.

## మామిడి రైతులకు తీపికబురు

మామిడి పంటకు బీమా అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురంలో 15%, ఎన్టీఆర్, కాకినాడ, వైఎస్ఆర్, అన్నమయ్య, విజయనగరం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో 16.77%, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, తిరుపతి, తూ.గో జిల్లాల్లో 17.74%, నంద్యాల, అనకాపల్లి, ఏలూరు జిల్లాల్లో 16.08% చొప్పున సగటు ప్రీమియంగా నిర్ణయించారు. రుణాలు తీసుకునే వారితో పాటు లేని వారికీ స్వచ్ఛందంగా బీమా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.





## ప్రముఖ దర్శకుడు జయభారతి కన్నుమూత

ప్రముఖ తమిళ దర్శకుడు జయభారతి(77) కన్నుమూశారు. కిడ్నీ ఇన్ఫెక్షన్ కారణంగా చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ నిన్న తుది శ్వాస విడిచారు. 1979లో క్రౌడ్ ఫండింగ్ విధానంలో కుడిసై సినిమా తీసి గుర్తింపు పొందారు. 50 ఏళ్ల సినీ ప్రస్థానంలో కేవలం 9 సినిమాలకే దర్శకత్వం వహించారు. పాత్రికేయుడిగా పనిచేస్తూ ప్రముఖ దర్శకుడు బాలచందర్‌కు పరిచయమయ్యారు. హీరోగా నటించాలని కోరగా, జయభారతి తిరస్కరించారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
EVENING EDITION 4PM




## రూ.2లక్షలు పెరిగిన బిట్‌కాయిన్

క్రిప్టో కరెన్సీ పెద్దన్న బిట్‌కాయిన్ బుల్‌రన్ కొనసాగుతోంది. 24 గంటల్లోనే రూ.2లక్షల మేర లాభపడింది. ప్రస్తుతం రూ.87 లక్షల వద్ద ట్రేడవుతోంది. రూ.84.19 లక్షల వద్ద కనిష్ఠ, రూ.88లక్షల వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. ఇక Mcap రూ.కోటి 70లక్షల కోట్లుగా ఉంది. క్రిప్టోలో రెండో అతిపెద్ద కాయిన్ ఎథీరియమ్ 24 గంటల్లో రూ.9127 పెరిగి రూ.3,47,014 వద్ద కొనసాగుతోంది. ట్రంప్ రాకతో క్రిప్టో మార్కెట్లు జోరుమీదున్నాయి.

## ఏడాదికి రూ.6,000.. కేంద్రం కీలక ప్రకటన

పీఎం కిసాన్ కింద ఏడాదికి ₹6వేల మొత్తాన్ని కౌలు రైతులకూ వర్తింపజేసే ప్రతిపాదనేదీ లేదని కేంద్ర మంత్రి రామ్‌నాథ్ వెల్లడించారు. ట్యాక్స్ పేయర్స్, ఉన్నతాదాయ వర్గాలు, గవర్నమెంట్ ఉద్యోగులు ఈ స్కీమ్ కింద లబ్ధి పొంది ఉంటే రాష్ట్ర ప్రభుత్వాలు రికవరీ చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 18 వాయిదాల్లో ₹3.46L Cr రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. AUG-NOV కాలానికి 9.58 కోట్ల మందికి ₹20,657Cr చెల్లించామన్నారు.





### మిమ్మల్ని బాధపెట్టినందుకు క్షమించండి:

## దక్షిణ కొరియా ప్రెసిడెంట్

దక్షిణ కొరియా ప్రెసిడెంట్ యూన్ సుక్ యోల్ క్షమాపణ చెప్పారు. తన అభిశంసన తీర్మానంపై ఓటింగుకు ముందు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 'మిమ్మల్ని ఆందోళన, అసంతృప్తికి గురిచేసినందుకు క్షమించండి. మరోసారి మార్షల్ లా కోసం ప్రయత్నించను. నా భవిష్యత్తును ఇక పార్టీయే నిర్ణయిస్తుంది. ఎలాంటి న్యాయ, రాజకీయ పరిణామాలకైనా నేను సిద్ధమే' అని అన్నారు. ఆయన చర్యల్ని ప్రతిపక్షాలతో పాటు స్వపక్ష సభ్యులూ వ్యతిరేకించారు.



## రైతులు ఎప్పుడూ.. ఆశపడతారే తప్ప అడుక్కోరు: కేటీఆర్

డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దంటూ రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, రైతును రహదారులపైకి లాగిన మీరా రైతుల గురించి మాట్లాడేదని మండిపడ్డారు. రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా రైతుల గురించి మాట్లాడేదంటూ ధ్వజమెత్తారు. రైతులు ఎప్పుడూ ఆశపడతారు తప్ప అడుక్కోరని చెప్పారు. వారికి సమయం రాకపోదని, మీకు తగిన గుణపాఠం చెప్పకపోరంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు.'రైతే రాజు నినాదం కాదు కేసీఆర్ ప్రభుత్వ విధానం. అడగకుండానే రైతుబంధు.. అడగకుండానే రైతుబీమా.. అడగకుండానే సాగునీళ్లు.. అడగకుండానే ఉచితంగా 24 గంటల కరంటు.. అడగకుండానే 100 శాతం పంటల కొనుగోళ్లు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనతో వ్యవసాయ రంగం వెన్నువిరిగి, బతుకుదెరువు కోసం వలసబాట పట్టిన అన్నదాతలలో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయం దండగ కాదు పండగ అని చాటిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కరోనా విపత్తులోనూ కర్షకులకు బాసటగా నిలిచిన చరిత్ర కేసీఆర్ గారిది. ప్రతి ఊరికీ వెళ్లి పంటలు కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ గారిది. రైతుబంధును రాజకీయం చేసి, రైతుభరోసా అంటూ భ్రమలు కల్పించి, రైతుభీమాను మాయం చేసి, 24 గంటల ఉచిత విద్యుత్తును ప్రశ్నార్థకం చేసి.. పంటల కొనుగోళ్లకు పాతరవేసి సాగునీళ్లను సాగనంపి.. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి రైతును రహదారుల పైకి లాగిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! ఇల్లిల్లూ తిరిగి అబద్ధపు హామీలు ఇచ్చి నాడు ఓట్లు అడుక్కున్న చరిత్ర మీది. అధికారం దక్కాక ఇల్లిల్లూ తిరిగి ఎమ్మెల్యేలను అడుక్కుని, కొనుక్కున్న చరిత్ర మీది. రైతులు ఎప్పుడూ.. ఆశపడతారు తప్ప అడుక్కోరు. సమయం రాక పోదు, మీకు గుణపాఠం చెప్పక పోరు. జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



## పోలవరం గడువు మార్పుపై సీఈవో అభ్యంతరం

పోలవరం ప్రాజెక్టును 2026 మార్చి నాటికి పూర్తిచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినందునే డెడ్‌లైన్‌ను ప్రకటించామని పీపీఏ సీఈవో అతుల్ జైన్ తెలిపారు. ఇప్పుడు 2027 డిసెంబర్‌కు పనులు పూర్తిచేస్తామని చెప్పడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి 2న డయాఫ్రం వాల్ పనులు మొదలు పెట్టాల్సిందేనని తేల్చి చెప్పారు. అడ్వాన్సుగా ఇచ్చిన రూ.2,300 కోట్లలో 75% నిధులు ఖర్చు పెడితేనే తదుపరి వాయిదా చెల్లిస్తామన్నారు.

## బీసీసీఐ సరైన పని చేసింది: యూసుఫ్

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియాను పాకిస్థాన్ పంపించకుండా బీసీసీఐ సరైన పని చేసిందని మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్ అభిప్రాయపడ్డారు. 'బీసీసీఐ ఎప్పుడూ భారత ఆటగాళ్ల భద్రత గురించే ముందు ఆలోచిస్తుంది. ఆదాయం కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తుంది' అని కొనియాడారు. వచ్చే ఏడాది పాక్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండగా.. ఆ దేశంలో తమ మ్యాచుల్ని ఆడేది లేదని బీసీసీఐ తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే.



## 'సారీ మమ్మీ.. చనిపోతున్నా' అని లెటర్ రాసి ఆత్మహత్య

మేడ్చల్ MLRIT హాస్టల్‌లో విద్యార్థిని శ్రావణి(18) ఆత్మహత్య ఘటనకు ఆరోగ్య సమస్యలే కారణంగా తెలుస్తోంది. అక్కడ దొరికిన సూసైడ్ నోట్‌లో 'కడుపునొప్పి భరించలేకపోతున్నా.. సారీ మమ్మీ' అని రాసి యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిన్న ఒంట్లో బాగాలేదని కాలేజీకి రానని ఆమె హాస్టల్‌లోనే ఉండిపోయినట్లు శ్రావణి ఫ్రెండ్స్ చెప్పారు. మధ్యాహ్నం హాస్టల్‌కు తిరిగి వచ్చేసరికి ఆమె ఉరేసుకుందన్నారు.

## తెలంగాణ తల్లి పాత విగ్రహాలను కూల్చేస్తారా!

BRS తెలంగాణ తల్లి విగ్రహం కల్వకుంట్ల కవితలా ఉందని గతంలో కాంగ్రెస్ విమర్శించింది. ఇప్పుడు కాంగ్రెస్ పెట్టే విగ్రహం సోనియాదని BRS విమర్శిస్తోంది. సమస్త ప్రజానీకం, సంస్కృతిని ప్రతిబింబించాల్సిన తెలంగాణ తల్లిని రేపు మరోపార్టీ అధికారంలోకి వస్తే మార్చదన్న గ్యారంటీ ఏంటని సగటు వ్యక్తి ఆవేదన.

# మూడు నిమిషాల పాటకు రూ. 2కోట్లు

చాలా మంది హీరోయిన్ చిన్న వయసులోనే హీరోయిన్స్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. అలా వచ్చిన వారు ఇప్పుడు సూపర్ హిట్స్ తో దూసుకుపోతున్నారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఒకరు. చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి అడుగుపెట్టింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె అందరూ హీరోలకు ఆమె ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. యంగ్ హీరోలందరూ ఆమెనే మొదటి ఛాయిస్ గా తీసుకుంటున్నారు. ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసిన ఆమె పేరే వినిపిస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? సినిమాల్లో హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే ఇప్పుడు స్పెషల్ సాంగ్స్ తోనూ అదరగొడుతుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.?ఆమె అందం, అభినయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. క్యూ ఎక్స్ ప్రేక్షన్స్ కు పెట్టింది పేరు ఆ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్, డాన్సింగ్ క్వీన్ శ్రీలీల. 2017లో కిస్ అనే కన్నడ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కన్నడలోనే పలు సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఆతర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిల్మ్ పెళ్లి సందడి (2021)తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది.



## పార్కులో ప్రమాదం.. రూ.2,624 కోట్ల నష్టపరిహారం

అమెరికాలోని ఓ పార్కులో ప్రమాదవశాత్తు మరణించిన యువకుడి కుటుంబానికి రూ.2,624 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఫ్లోరిడా కోర్టు తీర్పునిచ్చింది. 2022లో ఓర్లాండ్‌లోని ఐకాన్ పార్క్‌లో టైర్ శాంప్సన్ 70 అడుగుల ఎత్తు నుంచి జారిపడి మరణించాడు. దీనిపై ఆ బాలుడి తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించారు. దీంతో న్యాయస్థానం 310 మిలియన్ డాలర్లు (రూ.2,624 కోట్లు) బాధితుడి కుటుంబసభ్యులకు ఇవ్వాలని ఆదేశించింది.



## మేఘా శుక్లా బోల్డ్ లుక్

మేఘా శుక్లా ఇండియన్ సినిమా పరిశ్రమలో రాణిస్తున్న వర్ధమాన తార. అందం పుష్కలంగా ఉన్న ఈ యాక్టర్.. మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నది. బాలీవుడ్ సినీ నటి మేఘా శుక్లా తన బోల్డ్ చిత్రాలతో ఇన్‌స్టాగ్రామ్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించింది ఆమె తరచుగా సోషల్ మీడియాలో తన బోల్డ్ చిత్రాలను పంచుకుంటుంది. ఈ చిత్రాలలో నటి తన బోల్డ్ ఫిగర్‌ను ప్రదర్శిస్తూ కనిపించింది.

